



RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక




నల్లగొండ | epaper.news war.com | బుధవారం 2 సెప్టెంబర్ 2026 | సంపుటి :16 సంచిక :142 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00

# బంగారం కొనొద్దు.. స్వదేశీ
# వస్తువులే వాడండి..



## దేశ ప్రజలకు మోదీ పిలుపు

- భారత్ జీడీపీలో 7.8 శాతం వృద్ధి
- స్వదేశీ వస్తువులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న మోదీ
- విదేశీ ప్రయాణాలు తగ్గించాలని సూచన
- విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ వద్దని పిలుపు
- అవసరం లేకపోతే బంగారం కొనొద్దని సూచన

**దేశ ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధి సాధించిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు కీలక పిలుపునిచ్చారు. స్వదేశీ వస్తువులు, సేవలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అవసరం లేని విదేశీ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ నిర్వహించొద్దని చెప్పారు. అవసరం లేకపోతే బంగారం కొనుగోలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు.కిర్గిజిస్థాన్ నుంచి మంగళవారం ఉదయం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా విడుదల చేసిన వీడియోలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశ జీడీపీ 7.8 శాతం పెరిగిందని సోమవారం విడుదలైన గణాంకాలు వెల్లడించాయి.**

ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, సంక్షోభాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు ఉన్నా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు."విదేశీ దేశాలకు పర్యటనల కోసం వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ నిర్వహించొద్దు. 'వెడ్ ఇన్ ఇండియా' నినాదాన్ని పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారం కొనొద్దు" అని మోదీ సూచించారు.స్వదేశీ వస్తువులు, సేవలను ఎక్కువగా ఉపయోగిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని



చెప్పారు. భారత్ స్వావలంబన సాధిస్తే స్వాతంత్ర్యం వచ్చిన 100 ఏళ్ల నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.అంతర్జాతీయ సంక్షోభాల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఈ ఏడాది మేలోనూ మోదీ ప్రజలకు పలు సూచనలు చేశారు. అవసరమైన చోట 'వర్క్ ఫ్రమ్ హోమ్', ప్రజా రవాణా వినియోగం పెంచాలని కోరారు. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని సూచించారు.



## వాస్తవాలను దాస్తున్నారు.. కేంద్రంపై ఎంపీ జైరాం రమేశ్ విమర్శలు

భారత దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించిందన్న ప్రధాని మోదీపై రాజ్యసభ ఎంపీ జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. అవన్నీ ప్రచారార్భాటమేనని కొట్టిపారేశారు. గణంకాల గారడీతో మోదీ ప్రభుత్వం ప్రజలను భ్రమల్లో ముంచెత్తుతోందని ఎంపీ జైరాం రమేశ్ ఆరోపించారు. దేశంలో పెట్టుబడులు, వినియోగం మందగించాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం 'హై వోల్టేజ్' ధరల భారాన్ని సామాన్యులపై మోపుతోందని ఆరోపించారు. ముడిసరకుల ధరలు పెరగడంతో సామాన్యుల సొంతింటి కలలు కల్లలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

2



## ఇండిగో విమానానికి తప్పిన ముప్పు.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే..

గోవా నుంచి ఢిల్లీ బయలుదేరిన ఇండిగో విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. మంగళవారం ఉదయం 9.15 గంటలకు గోవా ఎయిర్ పోర్ట్ నుంచి విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఈ సాంకేతిక లోపం ఏర్పడింది. ఈ విషయాన్ని గుర్తించిన విమానం పైలట్ వెంటనే మనోహర్ ఎయిర్ పోర్ట్ అధికారులకు తెలియజేశారు. వారి అనుమతితో ఈ విమానాన్ని అత్యవసరంగా గోవా ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ చేశారు. దీంతో విమానంలోని ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు.

2



## విజయ్ ఫర్ పీఎం.. టీవీకే-కాంగ్రెస్ మధ్య విభేదాలు ముదురుతున్నాయా..

తమిళగ వెట్రి కళగం (ఎఖ) అధినేత, ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను 2029 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిగా ముందుకు తీసుకురావాలనే డిమాండ్ ఊపందుకుంటోంది. ఈ నినాదం కారణంగా టీవీకే, కాంగ్రెస్ మధ్య విభేదాలు మొదలైనట్టు వార్తలు వస్తున్నాయి. టీవీకే కార్యకర్తలు, నేతల నుంచి వినిపిస్తున్న 'విజయ్ ఫర్ పీఎం' నినాదంపై కాంగ్రెస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## 7.8 శాతం వృద్ధి రేటు.. దేశ ప్రజలకు అభినందనలు: ప్రధాని మోదీ



2

భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు.



## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హై కోర్టులో ఊరట

వార్త 2లో

## ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలి: పొన్నం ప్రభాకర్

సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సమావేశం జరిగిందని.. ఉత్సవాల ప్రశాంతంగా జరగడంపై చర్చించినట్లు చెప్పారు. సామూహిక ఉత్సవాలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గణేశ్ మండపాల నిర్వహణ, శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించామన్నారు. భక్తులకు మొక్కల పంపిణీ చేయాలని, కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు.

2



## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై స్టే ఎత్తేసిన తెలంగాణ హైకోర్టు

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. ఈ రెండు పథకాలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం ఎత్తివేసింది. ఈరోజు విచారణ జరిగింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు.



2

## ట్రంప్ సర్కారు కొత్త ప్రతిపాదన.. హెచ్-4 వీసాదారులకూ షాక్ తప్పదా?




2

# హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య


లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తోనూ సానుకూల ఫలితాలు

ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాలతోనూ చర్చలు ఫలప్రదం

సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఓ ప్రణాళిక

ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు

ప్రపంచ విద్యా శక్తికేంద్రంగా హైదరాబాద్




## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్(శ) వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని వివరించారు. గాదీూ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తోనూ సానుకూల ఫలితాలు వచ్చాయని తెలిపారు. అమెరికాలోని ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాలతోనూ చర్చలు ఫలప్రదమయ్యాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంయుక్త పరిశోధనలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఓ ప్రణాళిక రచిస్తున్నామని అన్నారు. ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ విద్యా శక్తికేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## 7.8 శాతం వృద్ధి రేటు.. దేశ ప్రజలకు అభినందనలు: ప్రధాని మోదీ

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు.

## వాస్తవాలను దాస్తున్నారు.. కేంద్రంపై ఎంపీ జైరాం రమేశ్ విమర్శలు

ఇంటర్నెట్ డెస్క్:

భారత దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించిందన్న ప్రధాని మోదీపై రాజ్యసభ ఎంపీ జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. అవన్నీ ప్రచారార్భాటమేనని కొట్టిపారేశారు. గణంకాల గారడీతో మోదీ ప్రభుత్వం ప్రజలను భ్రమల్లో ముంచెత్తుతోందని ఎంపీ జైరాం రమేశ్ ఆరోపించారు. దేశంలో పెట్టుబడులు, వినియోగం మందగించాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 'హై వోల్టేజ్' ధరల భారాన్ని సామాన్యులపై మోపుతోందని ఆరోపించారు. ముడిసరకుల ధరలు పెరగడంతో సామాన్యుల సొంతింటి కలలు కల్లలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధరాభారం కేవలం వంటింటికే పరిమితం కాలేదని అన్నారు. రాగి వైర్ ధర రూ. 850 నుంచి రూ. 1,700 కి, అల్యూమినియం ధర రూ. 350 నుంచి రూ. 650 కి చేరిందని వెల్లడించారు. 1,000 చదరపు అడుగుల ఇంటికి వైరింగ్ ఖర్చు రూ. 50 వేల నుంచి లక్ష రూపాయిలకు పెరిగిందని చెప్పారు. హోమ్ అప్లయన్సెస్, ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్లు, సోలార్ ప్యానెళ్ల ధరలు 10 నుంచి 20 శాతం వరకు పెరిగాయని అన్నారు. స్విచ్ సాకెట్లు, మెయిన్ లైన్ కేబుల్స్, టైల్స్, కార్మికులు ఖర్చు ఇలా అన్ని పెరిగాయని అన్నారు. ధరాభారం అన్ని వైపుల నుంచి ప్రజలకు షాకులిస్తోందని వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా కూడా మోదీ ప్రభుత్వం మాత్రం వాస్తవాలను మరుగున పరిచి, గణాంకాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ఉందని మండిపడ్డారు. త్రైమాసిక జీడీపీ గణాంకాలు దేశంలోని పరిస్థితుల్ని తప్పుగా చూపిస్తున్నాయని అన్నారు. వీక్ సెంటిమెంట్‌ను ప్రతిఫలించట్లేదని చెప్పారు. ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో భారత జీడీపీ 7.8 శాతం వృద్ధి సాధించడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. భారత్ ప్రగతిబాటలో దూసుకుపోతుంటే నిరాశావాదులు మాత్రం అసత్యాలను ప్రతిధ్వనిస్తున్నారని విమర్శించారు. ఈ వృద్ధి రేటు భారతీయుల సమష్టి శక్తికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ వృద్ధి రేటుకు కొనసాగించేందుకు భారతీయులు దేశీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా సూచించారు.

## ఇండిగో విమానానికి తప్పిన ముప్పు.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే..

న్యూఢిల్లీ,

గోవా నుంచి ఢిల్లీ బయలుదేరిన ఇండిగో విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. మంగళవారం ఉదయం 9.15 గంటలకు గోవా ఎయిర్ పోర్ట్ నుంచి విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఈ సాంకేతిక లోపం ఏర్పడింది. ఈ విషయాన్ని గుర్తించిన విమానం పైలట్ వెంటనే మనోహర్ ఎయిర్ పోర్ట్ అధికారులకు తెలియజేశారు. వారి అనుమతితో ఈ విమానాన్ని అత్యవసరంగా గోవా ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ చేశారు. దీంతో విమానంలోని ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇండిగో విమానం (6జు 2102) అత్యవసర ల్యాండింగ్ నేపథ్యంతో గోవా ఎయిర్‌పోర్టులో అధికారులు ఫుల్ ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ విమానంలోని ప్రయాణికులను ఢిల్లీ తరలించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్నట్లు ఇండిగో యాజమాన్యం ఈ సందర్భంగా వెల్లడించింది. అందుకోసం మరో విమానాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఇండిగో తెలిపింది. ఈ విమానం టేకాఫ్ అయిన ఐదు నిమిషాలకే ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తినట్లు పైలట్లు కనుగొన్నారని వివరించింది. విమానంలో ఏర్పడిన సమస్యను గుర్తించే పనిలో సాంకేతిక సిబ్బంది ఉన్నారని పేర్కొంది. ప్రయాణికులతోపాటు విమాన సిబ్బందికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని ఇండిగో సంస్థ తెలిపింది.

## విజయ్ ఫర్ పీఎం.. టీవీకే-కాంగ్రెస్ మధ్య విభేదాలు ముదురుతున్నాయా..

ఇంటర్నెట్ డెస్క్:

తమిళగ వెట్రి కళగం (ంఖ) అధినేత, ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను 2029 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిగా ముందుకు తీసుకురావాలనే డిమాండ్ ఊపందుకుంటోంది. ఈ నినాదం కారణంగా టీవీకే, కాంగ్రెస్ మధ్య విభేదాలు మొదలైనట్టు వార్తలు వస్తున్నాయి. టీవీకే కార్యకర్తలు, నేతల నుంచి వినిపిస్తున్న 'విజయ్ ఫర్ పీఎం' నినాదంపై కాంగ్రెస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు 2029 లోక్‌సభ ఎన్నికల్లో విజయ్‌ను ప్రధాని అభ్యర్థిగా ముందుకు తీసుకురావాలని తమిళనాడులోని పలు ప్రాంతాల్లో పోస్టర్లు కనిపిస్తున్నాయి. టీవీకే కార్యకర్తల్లో ఈ ప్రచారం క్రమంగా ఊపందుకుంటోంది. ప్రతిపక్ష కూటమి తరఫున కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని అభ్యర్థిగా ఉండనున్నారు. దీంతో విజయ్ వర్సెస్ రాహుల్ గాంధీ అంశం తమిళనాడు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. విజయ్‌ను ప్రధాని అభ్యర్థిగా ప్రచారం చేయడంపై తమిళనాడు కాంగ్రెస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారుటీవీకే ప్రభుత్వానికి ప్రస్తుతం కాంగ్రెస్ సహా కొన్ని మిత్రపక్షాల మద్దతు కీలకం. ఈ నేపథ్యంలో విజయ్‌ను ప్రధాని అభ్యర్థిగా ముందుకు తీసుకురావాలన్న టీవీకే కార్యకర్తల ప్రచారం రెండు పార్టీల సంబంధాలను మరింత సంక్లిష్టంగా మార్చే అవకాశం ఉంది. టీవీకే–కాంగ్రెస్ మధ్య విభేదాలపై చర్చ జరుగుతున్న సమయంలో తమిళనాడు అసెంబ్లీలో కూడా కీలక మార్పు చోటుచేసుకుంది. కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత తారహై కుత్‌బర్ట్ సీటును టీవీకే సభ్యులకు కేటాయించిన విభాగం నుంచి ప్రతిపక్ష బెంచీల ముందు వరుసకు మార్చారు. ఈ మార్పు వెనుక రాజకీయ కారణాలున్నాయన్న ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే కుత్‌బర్ట్ మాత్రం ఆ వాదనను ఖండించారు. తనకు కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా కొత్త బాధ్యత రావడంతోనే సీటింగ్‌లో మార్పు జరిగిందని స్పష్టం చేశారు. టీవీకే–కాంగ్రెస్ మధ్య తీవ్రమైన విభేదాలు లేవని కుత్‌బర్ట్ స్పష్టం చేశారు. విజయ్, రాహుల్ గాంధీ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. 'విజయ్ ఫర్ పీఎం' అనేది టీవీకే పార్టీ అధికారిక నిర్ణయం కాదని, కార్యకర్తల నుంచి వచ్చిన నినాదమేనని తెలిపారు.

## ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలి: పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,

సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సమావేశం జరిగిందని.. ఉత్సవాల ప్రశాంతంగా జరగడంపై చర్చించినట్లు చెప్పారు. సామూహిక ఉత్సవాలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గణేశ్ మండపాల నిర్వహణ, శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించామన్నారు. భక్తులకు మొక్కల పంపిణీ చేయాలని, చేనేత కండువాలు వాడాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితిని కోరామన్నారు. మట్టి వినాయకులను వాడి... పర్యావరణాన్ని కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. బోనాల ఉత్సవాల సమయంలో మంచి వర్షాలు కురవాలని అన్ని ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు. వినాయక మండపాల్లో ఎల్‌నినో కష్టాల నుంచి గట్టెక్కించి.. మంచి వర్షాలు కురవాలని పూజలు చేయాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితికి ప్రభుత్వం నుంచి సూచించామన్నారు. కోర్టులను గౌరవిస్తూనే ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హై కోర్టులో ఊరట

హైదరాబాద్,

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసులో ఆయనపై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆర్డర్‌ను డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 3వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. అప్పటి వరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని మార్చాలనే సింగిల్ బెంచ్ ఆర్డర్‌ను తాత్కాలికంగా డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి ఆదేశాల వరకు లోతుకుంటా భూముల జోలికి వెళ్లవద్దని హై కోర్టు స్పష్టం చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తరఫున హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై అప్పీల్‌కు హైడ్రా కమిషనర్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇదే కేసులో రంగనాథ్‌ని తప్పించి మరో అధికారిని నియమించాలని సింగిల్ జడ్జి గతంలో తీర్పునిచ్చారు. ఈ క్రమంలోనే సింగిల్ జడ్జి తీర్పుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు.

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై స్టే ఎత్తేసిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్,

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. ఈ రెండు పథకాలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం ఎత్తివేసింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలుపై హైకోర్టు సింగిల్ ధర్మాసనం విధించిన స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర సర్కార్.. డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయగా.. ఈరోజు విచారణ జరిగింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలపై సింగిల్ బెంచ్ స్టే విధించడం వల్ల పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పథకం వల్ల ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు మేలు జరుగుతోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పథకాల చట్టబద్ధతను సవాల్ చేస్తూ సింగిల్ బెంచ్‌లో వేసిన పిటిషన్‌కు విచారణార్హత లేదని తెలిపారు. పథకం అమలుపై ఉన్న స్టేను ఎత్తివేయాలని కోరారు. అడ్వకేట్ జనరల్ వాదనలతో ఏకీభవించిన సీజే ధర్మాసనం.. స్టేను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## ట్రంప్ సర్కారు కొత్త ప్రతిపాదన.. హెచ్-4 వీసాదారులకూ షాక్ తప్పదా?

ఇంటర్నెట్ డెస్క్:

అమెరికాలో ఉపాధి పొందుతున్న విదేశీయులకు షాకిచ్చే మరో ప్రతిపాదనను ట్రంప్ సర్కారు సిద్ధం చేసింది. హెచ్–1బీ వీసాదారుల జీవిత భాగస్వాములకు ఉద్యోగానుమతిని నిలిపివేసే ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. హెచ్–1బీ వీసాదారుల జీవితభాగస్వాములు హెచ్–4 వీసా సాయంతో అమెరికాకు వెళతారన్న విషయం తెలిసిందే. ఆ తరువాత అక్కడ ఎంప్లాయ్‌మెంట్ ఆథొరైజేషన్ డాక్యుమెంట్ (ఈఏడీ) సాయంతో ఉపాధి పొందుతారు. అయితే, హెచ్–4 వీసాదారులకు అమెరికాలో ఉపాధికి అర్హత లేకుండా చేసే ప్రతిపాదన డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) తెరపైకి తెచ్చింది. ఉపాధి పొందేందుకు అర్హత ఉన్న విదేశీయుల జాబితా నుంచి హెచ్–4వీసాదారులను తొలగించాలన్నది ఈ ప్రతిపాదన సారాంశం. అయితే, ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఈ అంశాన్ని ప్రజల ముందుకు ఎప్పుడు తెస్తారనే విషయంలో ఎలాంటి టైమ్ టేబుల్ ప్రభుత్వం నిర్ణయించలేదు. 2017లోనే ట్రంప్ సర్కారు హెచ్–4 వీసాదారులపై ఆంక్షలకు ప్రయత్నించింది. హెచ్–4 వీసాదారులకు అమెరికాలో జాబ్స్‌కు అర్హత లేకుండా చేద్దామనుకుంది. కానీ వివిధ కారణాలతో 2021లో ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. ప్రస్తుతం హెచ్–4 వీసాదారులు ఎప్పటివలెనే ఈఏడీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే మాత్రం అక్కడి భారతీయ కుటుంబాలపై అధిక ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. హెచ్–1బీ వీసాదారుల్లో 71 శాతం మంది భారతీయులన్న విషయం తెలిసిందే.

## 'ఆపరేషన్ సిందూర్'లో అదరగొట్టిన ఎస్-400కు మరో ఆర్డర్!

ఇంటర్నెట్ డెస్క్:

'ఆపరేషన్ సిందూర్'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్–400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్–400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన్'గా పిలుస్తున్న ఎస్–400.. గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది. శత్రువుల వైపు నుంచి వచ్చిన ప్రమాదాలను విజయవంతంగా అడ్డుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. ఎస్–400 పనితీరుకు సంబంధించి పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా గతంలో ఓ పోడ్‌కాస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన నిఘా విమానాన్ని 314 కి.మీ. దూరంలో ఎస్–400 కూల్చివేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత దూరంలో భూమి నుంచి ప్రయోగించిన గగనతల రక్షణ క్షిపణి లక్ష్యాన్ని ఛేదించడం అత్యంత అరుదని నాడు రక్షణ రంగంలో చర్చ కూడా జరిగింది. ఎస్–400 అనేది ఒకే మిసైల్ కాదు. ఇందులో అత్యాధునిక రాడార్లు, కమాండ్ వ్యవస్థలు, వివిధ రకాల క్షిపణులు వంటి అనేక భాగాలుంటాయి. వీటిలోని కొన్ని క్షిపణులకు 400 కి.మీ. వరకు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటుంది. దీంతో శత్రు విమానాలు భారత గగనతలానికి చేరకముందే వాటిని గుర్తించి ఎదుర్కోగలవు. ఈ కారణంగానే భారత్ తన బహుళస్థాయి వైమానిక రక్షణ వ్యవస్థలో ఎస్–400కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. 2018లో కుదిరిన తొలి ఒప్పందం ప్రకారం.. భారత్ మొత్తం 5 ఎస్–400 యూనిట్లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఇప్పటివరకు 4 యూనిట్లు భారత్‌కు అందాయి. ఇంకో యూనిట్ నవంబర్ నాటికి అందే అవకాశముంది. తాజాగా మరో 5 యూనిట్ల కోసం భారత్ ఆసక్తి చూపుతోంది.

న్యూస్ వార్ వార్తా పత్రిక

సంపాదకీయం...

# డాలర్‌కు 'బ్రిక్స్' చెక్స్?

ప్రపంచంలో 400 కోట్ల జనాభా, ఆర్థిక వ్యవస్థలో 41 శాతం, వాణిజ్యంలో 26 శాతం వాటా కలిగిన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా తదితర దేశాలతో కూడిన బ్రిక్స్ అగ్రనాయకులు సెప్టెంబర్ 12, 13 తేదీలలో భారత్ రాజధాని న్యూఢిల్లీలో సమావేశమై అనేక కీలక నిర్ణయాలకు నాంది పలుకనున్నారు. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వర్ధమాన దేశాల మీద ఎడాపెడా సుంకాలు పెంచుతూ వాటి ఆర్థిక, వాణిజ్యాలను దెబ్బ తీస్తున్న పూర్వరంగంలో జరుగుతున్న బిక్స్ 18వ శిఖరాగ్ర సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా పార్లమెంటు, సుప్రీంకోర్టు అడ్డుకున్నా మరో సాకుతో సుంకాలు పెంచడం ట్రంప్ ఆపనందున డాలర్ పెత్తనాన్ని ఎదుర్కొనేందుకు ఆర్ 5 పేరుతో బిక్స్ కరెన్సీని చెలామణిలోకి తేవాలని కూటమి సభ్య దేశాలు కృతనిశ్చయంతో ఉన్నాయి. భారత ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరగనున్న ఈ అగ్రనాయక సభలో మనకు నమ్మకమైన మిత్రుడుగా వున్న రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, తదితర సభ్యదేశాల అధినాయకులు తమ తమ భారీ ప్రతినిధి వర్గాలతో శిఖరాగ్ర సభకు రానున్నారు. అగ్రరాజ్యం అమెరికా ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఐక్యరాజ్య సమితిలను నియంత్రణ చేస్తూ అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలను దెబ్బతీసే యత్నాలు చేస్తూనే ఉన్నందున ఈ సంస్థలలో తేదలచిన సంస్కరణల గురించి అగ్రనాయకులు చర్చించనున్నారు. మానవాళి శ్రేయస్సు లక్ష్యంగా, అంకుర సంస్థల ఏర్పాటు, కొత్త ఆవిష్కరణలు, స్వచ్ఛ ఇంధన ఉత్పత్తి, పెంపు, సుస్థిర సరఫరా గొలుసుల ఏర్పాటు వంటి అనేక ప్రాముఖ్యం గల అంశాలపై అగ్ర నాయకులు తీసుకునే నిర్ణయాలు పేద దేశాలకు ఎంతో ఉపయోగకరం. ప్రపంచవ్యాప్తంగా పలు కీలక ప్రాంతాల్లో ఎడతెగని సంఘర్షణలు, యుద్ధాల వల్ల సరఫరా గొలుసులకు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రజలు సతమతమవుతున్నారు.

అందుకే సరకుల రవాణా గొలుసుల పటిష్టత ద్వారా నిరాటంకంగా సరఫరాలు పెరిగి, వాణిజ్య అభివృద్ధి జరగడం అన్ని దేశాలకు అవసరమే. సుస్థిర రీతిలో సరకుల రవాణా సహకారం పెంపొందించడం, స్వచ్ఛంద ఏకాభిప్రాయం గురించి, బిక్స్ బ్యాంక్ ఏర్పాటుపై దృష్టి సారించనున్నారు. సభ్యదేశాల మీద ఏకపక్షంగా విధించే ఆంక్షలను ఎదుర్కోవడంపై 11 సభ్య దేశాలు, మరో 10 భాగస్వామ్య దేశాల నేతలు చర్చిస్తారు. ఆఫ్రికన్ యూనియన్, గల్ఫ్ సహకార మండలి, ఏషియన్ యూనియన్ నాయకులు, ఇరాన్, యుఎఇ, ఇండోనేషియా అధ్యక్షులు, అగ్ర నాయక సభలో పాల్గొంటున్నారు. ఈజిప్టు, సౌదీ అరేబియా, సభ్య దేశాలు గా, బెలారస్, బొలీవియా, క్యూబా, కజకిస్తాన్, మలేసియా, నై జీరియా, ఉగాండ, వియత్నాం, థాయిలాండ్, ఉజ్బెకిస్తాన్‌లు భాగ స్వామ్య దేశాలుగా పాల్గొనడం విశేషం. ప్రపంచ జనాభాలో మొదటి స్థానంలో ఉన్న భారత్, రెండో స్థానంలో ఉన్న చైనా మధ్య ఈ సందర్భంగా జరిగే ఆర్థిక, వాణిజ్య చర్చలు ఉభయ తారకంగా ఉండగలవని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ నేతృత్వంలో వచ్చే భారీ ప్రతినిధి వర్గం, మన ప్రధాని నేతృత్వంలో భారత ప్రతినిధి వర్గంతో జరిగే చర్చలు ద్వైపాక్షిక సంబంధాల ఇతోధిక వృద్ధి కి, ఆర్థిక, వాణిజ్యం విస్తరణకు తోడ్పడుతాయని రెండు దేశాలు ఆశాభావంతో వున్నాయి. అతి పెద్ద జనాభా, ఆర్థిక వ్యవస్థ, విస్తీర్ణం, ప్రాచీన నాగరికతలు గల భారత చైనాల మధ్య సుహృద్భావ సంబంధాలు నెలకొంటే అది ఉభయ దేశాల ప్రజలకు ఎంతో మేలు. కొనుగోలు శక్తి విషయంలో చైనా తొలి స్థానంలో, భారత్ 3వ స్థానాల్లో ఉన్నాయి. మాటలు సరే.. చేతలే కరువు~ాఎజవతీఅంవఎవత్ ప్రపంచ జనాభాలో భారత, చైనాలు 35 శాతం కలిగి ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇటీవల భారత, చైనాలలో పెక్కు నగరాల మధ్య నేరుగా విమాన సర్వీసులు పునఃప్రారంభమై ఆర్థిక, వాణిజ్య అభివృద్ధికి బాటలు వేస్తున్నాయి. నగరాలు, యూని వర్శిటీలు, వాణిజ్య, పారిశ్రామిక సంస్థల మధ్య సహకారం విస్తరి స్తున్నది. ఇది రెండు దేశాలకే గాక ఆసియాకు, మొత్తం ప్రపంచానికి లాభిస్తుంది. భారత, చైనాలు సమీప భవిష్యత్తులో ప్రపంచ ఆర్థికాభివృద్ధికి చోదకశక్తులుగా నిలువనున్నాయి. రెండు దేశాల ఉమ్మడి జిడిపి ప్రస్తుతం 28.4 శాతం. రెండు దేశాల పంచశీల సిద్ధాంతం అంతర్జాతీయ సంబంధాలకు ప్రాతిపదికగా ఉన్నాయి. కలసి సాగితే, పరస్పర సహకారం పెంపొందించు కుంటే అది రెండు దేశాల ప్రజలకు, ఆర్థిక వ్యవస్థలకు ఎంతో ప్రయోజనకరం. సాంకేతిక పరిజ్ఞానంతో యువత రానున్న కాలంలో రెండు దేశాలకు




వారధులుగా నిలవనున్నారు. బిక్స్, అనుబంధ దేశాలు ప్రపంచ జిడిపిలో 35 ట్రిలియన్‌లు దాటు తున్నందున ఈ దేశాల సమష్టి శక్తి, వచ్చే రెండేళ్లలో జి–7 దేశాల కంటే 3 రెట్లు ఎక్కువగా వృద్ధిచెందనున్నట్లు ఆర్థిక నిపుణులు అంచనా. ప్రాచీన నాగరికత లకు నెలవులైన బిక్స్ దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు పెంపొందితే అది విశ్వశ్రేయస్సుకు ఎంతో మేలు చేస్తుంది.

# భగీరథ ప్రయత్నంతో కరవు సీమకు కృష్ణమ్మ

## 30 ఏళ్ల కల సాకారం..వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ప్రారంభించిన సీఎం

## నల్లమల కొండల్ని చీల్చుకుని నల్లమల సాగర్‌కు కృష్ణమ్మ పరుగు

## తొలిదశతో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు..4 లక్షల మందికి తాగునీరు


## జలహారతి అనంతరం కృష్ణా జలాలకు సీఎం సాష్టాంగ నమస్కారం

## 2028లో రెండోదశ పూర్తి...మార్కాపురంలోనూ కృష్ణా పుష్కరాలు

## మార్కాపురం దోర్నాల వద్ద బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం

మార్కాపురం,

మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద నల్లమల కొండల్లోని జంట సొరంగాల నుంచి వెలువడిన కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జల హారతి ఇచ్చి స్వాగతించారు. అనంతరం ప్రాజెక్టు తొలిదశ ప్రారంభోత్సవానికి సూచికగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కరవునేలను తాకిన కృష్ణా జలాలకు ముఖ్యమంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు. శ్రీశైలం జలాశయంలోని కొల్లం వాగు నుంచి గ్రావిటీ ద్వారా తరలించిన కృష్ణా జలాలు వెలిగొండ జంట సొరంగాల మీదుగా గంటవానిపల్లె అక్విడెక్టుకు చేరుకుని నల్లమల సాగర్ వైపు పరుగులు తీశాయి. నల్లమల కొండలను చీల్చుకుని కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మకు స్థానిక మహిళలు, ప్రజలు పుష్పాలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం పవిత్ర జలాలను సీఎం చంద్రబాబు మంత్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులపై స్వయంగా చల్లారు. అక్విడెక్టు వద్ద రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్విచ్ నొక్కి జలాలను దిగువకు వదిలారు.



వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తన జీవితంలో భావోద్వేగ సందర్భమని చంద్రబాబు పేర్కొన్నారు. 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేశానని, సరిగ్గా 30 ఏళ్ల తర్వాత 2026 ఆగస్టు 31న ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తున్నానని చెప్పారు. సీఎం మాట్లాడుతూ.. "ఆ రోజు చేసిన సంకల్పం.. ఈ రోజు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారింది. ఇది భగీరథ ప్రయత్నం. కొండలు అడ్డు వచ్చినా తొలిచి ముందుకు వెళ్లాం. కరువు నేలకు కృష్ణమ్మను తీసుకొచ్చాం. శ్రీశైలం మల్లన్న సన్నిధి నుంచి బయలుదేరిన కృష్ణమ్మ.. మార్కాపురం చెన్న కేశవుడు కొలువైన నేలకు జలహారతి ఇస్తోంది. ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించుకుని జల సిరులతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు తొడిగాం. వెలిగొండ బంగారు కొండ అవుతుంది. ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. మాట ఇచ్చాం.. ప్రాజెక్టు పూర్తి చేసి కృష్ణమ్మను తరలించాం. ఇక సంపద సృష్టిస్తాం. మార్కాపురం గడ్డకు, కరువుతో పోరాడిన రైతన్నలకు, ఫ్లోరైడ్ బాధలు భరించిన కుటుంబాలకు, నీటి కోసం ఎదురు చూసి అలసిపోయిన తరాలకు కృష్ణా జలాలతో కొత్త ఊపిరి ఇస్తున్నాం."అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### నిర్వాసితుల త్యాగాలకు పాదాభివందనం

వెలిగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు, గ్రామాలను త్యాగం చేసిన 11 గ్రామాల ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని సీఎం అన్నారు. రైతుల త్యాగం లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. "ప్రాజెక్టు వల్ల లబ్ధి పొందేవారు ఎంత సంతోషంగా ఉంటారో.. నిర్వాసితులు కూడా అంతే సంతోషంగా ఉండాలి. కేవలం 48 రోజుల్లో 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం అందించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిర్వాసితుల బాధలు, అవసరాలను గుర్తించి అదనంగా మరో రూ.169 కోట్లు చెల్లిస్తున్నాం. కటాఫ్ తేదీని పెంచి 18 ఏళ్లు నిండిన యువతకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున అందించాం. రూ.10,200 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటివరకు రూ.7,983 కోట్లు ఖర్చు చేసి మొదటి దశను పూర్తి చేశాం. 18.8 కిలోమీటర్ల మేర జంట సొరంగాలు, 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాలువల పనులు పూర్తి అయ్యాయి. తొలిదశలో భాగంగా నల్లమల సాగర్‌కు 10.70 టీఎంసీల నీటిని తరలిస్తాం. 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందుతుంది. వెలిగొండ పూర్తయితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 3.36 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 84 వేల ఎకరాలు, కడప జిల్లాలో 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. తీగలేరు కాలువ కింద 62 వేల ఎకరాలు, గొట్టిపడియ కాలువ కింద 9,500 ఎకరాలు, తూర్పు ప్రధాన కాల్వ కింద 3.70 లక్షల ఎకరాల ఆయకట్టు సుస్థిరం అవుతుంది. కృష్ణమ్మ రాకతో పశ్చిమ ప్రకాశంలో ఫ్లోరైడ్ అనే పదం గత చరిత్రగా మిగిలిపోతుంది. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టాలకు ముగింపు. కరువు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర." అని ముఖ్యమంత్రి అభివర్ణించారు.

### వెలిగొండకు 2019లో గ్రహణం.. 2024లో విముక్తి"

2019లో గొడ్డలి పార్టీ అధికారంలోకి రావడంతో వెలిగొండ ప్రాజెక్టుకు గ్రహణం పట్టింది. విలువైన నిర్మాణ కాలాన్ని వృథా చేశారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి అరకొరగా చెల్లింపులు చేశారు. ఎన్నికలకు నెల రోజుల ముందు ప్రాజెక్టును పూర్తి చేశామని చెప్పడం, రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్‌లో ఉండగానే జాతికి అంకితం చేశామని ప్రకటించడం ప్రజలను మోసం చేయడమే. ఫేక్ డ్రామాలు, సినిమా సెట్టింగులతో ప్రజల్ని, రైతుల్ని మోసం చేసిన వ్యక్తుల్ని ఏం చేయాలి. రెండు సొరంగాలు మొత్తం తిరిగానని చెప్పుకుంటున్న వ్యక్తులు ఈ ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎందుకు ఇవ్వలేదు. పనులు చేసేశామని చెప్పి బుకాయించటం తప్పు. ఫేక్ మాటలు చెప్పే వ్యక్తుల్ని, మోసం చేసిన వారి గురించి ఈ ప్రాంత ప్రజలు నిలదీయాలి. గొడ్డలి పార్టీ హయాంలో సొరంగాల్లో టీబీఎం యంత్రం ఇరుక్కు పోవడంతో పనులు పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే సమస్యలను పరిష్కరించి పనులు పూర్తి చేసి ఇప్పుడు కృష్ణా జలాలను అందించింది. చరిత్రను ఎవరూ తిరగ రాయలేరు. ఫేక్ ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొడతాం. చెడును ఖండించాలి. మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉండాలి."అని సీఎం వ్యాఖ్యానించారు. మార్కాపురంలోనూ 2028 కృష్ణా పుష్కరాలువెలిగొండ ప్రాజెక్టు మొత్తం పూర్తికావడానికి మరో రూ.1,900 కోట్ల పనులు చేయాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. వెలిగొండ ఫేజ్–2ను కూడా 2028 నాటికి పూర్తి చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని, రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌లో మార్కాపురాన్ని భాగం చేశామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ విధానమని, రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తామని స్పష్టం చేశారు. దేశం ఎదుర్కొంటున్న నీటి సమస్యలకు నదుల అనుసంధానమే పరిష్కారమని చంద్రబాబు అన్నారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని, 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తరలిస్తున్నామని, తదుపరి వంశధార వరకూ తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో గోదావరి–కావేరి అనుసంధానం జరగాలని, మహానది–గంగానదులను అనుసంధానిస్తే దేశం సుభిక్షంగా మారుతుందని ఆకాంక్షించారు.

# రోడ్డు నిర్మాణం కోసం సునీత పాదయాత్ర

## ప్రభుత్వం రోడ్లను విస్మరించిందని విమర్శ

మెదక్,

మెదక్ జిల్లా వెల్దుర్తి నుంచి పిల్లికొట్టాల వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమైంది. సోమవారం ఉదయం నర్సాపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి నుంచి పాదయాత్రగా కలెక్టరేట్‌కు బయల్దేరారు. అక్కడ జిల్లా కలెక్టర్‌కు ఆమె వినతిపత్రం అందజేయనున్నారు. ఈ సందర్భంగా సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వెల్దుర్తి?పిల్లికొట్టాల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్డు నిర్మాణాన్ని చేపట్టకుండా ఆ నిధులను రద్దు చేసిందని విమర్శించారు. ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే డబుల్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రహదారి నిర్మాణం కోసం ప్రజల తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రోడ్లను పూర్తిగా విస్మరించిందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. వాటిని బీటీ రోడ్లుగా నిర్మాణం చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు . పాదయాత్రకు మద్దతుగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమో మాట్లాడుతూ.. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం బీటీ రోడ్లు నిర్మాణం చేసేందుకు నిధులు మంజూరు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిధులు రద్దు చేసిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం గెలిచాక ప్రజలను మోసం చేసిందనన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాడుతుందన్నారు.

# ప్రేమ విఫలమై కానిస్టేబుల్ ఆత్మహత్య

హైదరాబాద్,

హైదరాబాద్‌లో దారుణం జరిగింది. అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏఆర్ కానిస్టేబుల్ నిభాష్ ఆత్మహత్య చేసుకున్నాడు. లవ్‌ఫెయిల్యూర్‌నే బలవన్మరణానికి కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ తిరుమలనగర్‌లో నివాసం ఉంటున్న నిభాష్ (25) పెట్లబుర్జులో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. అయితే ఆమె కుటుంబసభ్యులు పెళ్లికి నిరాకరించారు. దీంతో నిభాష్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.

# సీడ్ గణెళిశుడిని పూజించడం మంచిది

## పర్యావరణ హితానికి అది ఎంతో మేలు

హైదరాబాద్,

వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత విగ్రహాలను ప్రోత్సహించాలని మెగాస్టార్ చిరంజీవి పిలుపునిచ్చారు. ప్రకృతి సంరక్షణ, పచ్చదనం పెంపు కోసం ఈసారి అందరూ సీడ్ గణెళిశుడిని పూజించాలని కోరారు. మట్టి వినాయకుడిని పూజించడం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని చెప్పారు. సీడ్ గణెళిశుడిని పూజించిన అనంతరం ఇంట్లోనే నిమజ్జనం చేస్తే.. అందులోని విత్తనం మొలకెత్తి మొక్కగా ఎదిగి మనల్ని ఆశీర్వదిస్తుందని అన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రూపొందించిన సీడ్ గణెళిశా ప్రతిమలను చిరంజీవి ఆదివారం తన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రూపకర్త, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను ఓ యజ్ఞంలా భావించి ఇప్పటికే కోట్లాది మొక్కలు నాటేలా ప్రజలను ప్రోత్సహిస్తున్న సంతోష్ కుమార్‌ను అభినందించారు. ఆయన చేస్తున్న కృషికి తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. వినాయక చవితి సందర్భంగా పండుగ ఉత్సాహంతో పాటు ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి మేలు జరిగేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. సీడ్ గణెళిశుడిని ఆరాధించడం ద్వారా అటు పుణ్యం.. ఇటు పురుషార్థం.. అంటే ప్రకృతిని కాపాడే బాధ్యత దక్కుతుంది' అని చిరంజీవి అన్నారు. 'వినాయక చవితి వచ్చిందంటే ఊరూవాడా వేడుకలే. అయితే ఇటీవల పోటీ పెరిగిపోవడంతో ఎ÷–లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. దీంతో నీళ్లు కలుషితమవుతున్నాయి. పండుగతో అందరికీ ఆరోగ్యం అందాలి. భగవంతుడి ఆశీస్సులు లభించాలి. ఈ నేపథ్యంలో సోదర సమానుడైన సంతోష్ సీడ్ గణెళిశాను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అని చెప్పారు.

# గిడుగు రామమూర్తికి ఘన నివాళులు

ఏలూరు,

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయసంస్థ, ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహులు, సంఘ సంస్కర్త, శాస్త్రవేత్త గిడుగు వెంకట రామమూర్తి 163 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. డిప్యూటీ లైబ్రేరియన్ ఎ నారాయణ రావు తదితరులు గిడుగు రామమూర్తి చేసిన సేవలను స్మరించుకున్నారు. గ్రాంథికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, నిత్యవ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియజెప్పిన మహనీయులు అంటూ కొనియాడారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# చేయూత పెన్షన్ల దరఖాస్తుకు గడువు పెంపు

**చండూరు సెప్టెంబర్ 1 (న్యూస్ వార్)**

చేయూత పెన్షన్ల కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తుల స్వీకరణకు నిన్నటితో గడువు ముగిసింది. దరఖాస్తుకు సంబంధించిన ధ్రువపత్రాలు సమర్పించడానికి ఇచ్చిన సమయం సరిపోలేదనే అర్హులైన లబ్ధిదారుల అభ్యర్ధనను పరిగణలోకి తీసుకొని ఈనెల 15 వరకు దరఖాస్తు స్వీకరణకు ప్రభుత్వం గడువు పెంచిందని మున్సిపల్ కమిషనర్ ఎన్ మల్లేశం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇప్పటివరకు మున్సిపల్ కార్యాలయానికి వితంతు పెన్షన్ కు112 దరఖాస్తులు, ఒంటరి మహిళల పెన్షన్ కు 21 దరఖాస్తులు, వికలాంగుల పెన్షన్ కు 59 దరఖాస్తులు, చేనేత పెన్షన్ కు 86 దరఖాస్తులు, గీత కార్మిక పెన్షన్ కు 45 దరఖాస్తుల చొప్పున మొత్తం 323 దరఖాస్తులు అందినట్లు తెలియజేస్తూ, ఈనెల 15 తరువాత గడువు పెంచడం అనేది ఉండదు. కాబట్టి లబ్ధిదారులు ఈ లోపుననే తమ దరఖాస్తులు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని వారు తెలియజేశారు.

# రాహుల్ గాంధీ పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినందుకు నిరసన



**చండూర్ సెప్టెంబర్ 1 (న్యూస్ వార్)**

పట్టణ కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీ అగ్రనేత అయిన రాహుల్ గాంధీపై ఉత్తరఖండ్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ ఐ ఆర్ ను వెంటనే రద్దు చేయాలని, ఈ ఘటనకు బాధ్యులైన బిజెపి కార్యకర్తలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోడి గిరిబాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐతరాజు మల్లేష్, చేనేత సహకార సంఘ అధ్యక్షుడు పున్న ధర్మేందర్, కళ్లెట్ల మారయ్యతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగాశ్రీ ఇంద్రపాటి ముత్యాలమ్మవారి చతుర్ధశ వార్షికోత్సవము

**చండూరు సెప్టెంబర్ 1 న్యూస్ వార్**



పట్టణ శివారులో కొలువై ఉన్న శ్రీ ఇంద్రపాటి ముత్యాలమ్మ వారి చతుర్దశ వార్షికోత్సవం వేద పండితులు శ్రీ చిరివెల్లి హరికిషన్ శర్మ , బ్ర శ్రీ చిరివెల్లి ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు గణపతి పూజతో మొదలైన కార్యక్రమం తర్వాత అమ్మవారికి బోనాలు సమర్పించి విశేష పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. పూర్తి ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ఆలయ పూజారి రావిరాల ఓంకారం పర్యవేక్షణలో జరిగింది. వార్షికోత్సవానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు ముమ్మడి యాదగిరిచారి,అనిత సహకారంతో ఆలయ కమిటీ వారు అన్నప్రసాద వితరణ చేశారు.

# ముందస్తు చర్యగా మర్రిగూడ బీజేపీ నాయకుల అరెస్ట్

**మర్రిగూడ సెప్టెంబర్ 1 (న్యూస్ వార్)**

బీజేపీ రాష్ట్ర కార్యాలయం పైన నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు రాష్ట్ర బీజేపీ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మర్రిగూడ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఎలాంటి నిరసన చర్యలకు దిగకుండా పోలీస్ వారు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పందుల రాములు గౌడ్ మాట్లాడుతూ రాష్టంలో సమస్యలు పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి కార్యాలయాలపై ఇండ్లపై దాడులు చేయడం సిగ్గుచేటు అని రాష్ట్రంలో ని విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్ లపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఏమి చేయాలో అర్థం కాక బిజెపి రాష్ట్ర కార్యాలయంపై నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటి పైన కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం సరికాదని, వీధి రౌడీలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రవర్తిస్తుంటే చూస్తూ ఉండబోమని హెచ్చరించారు. పోలీస్ లు ముందస్తు చర్యల్లో భాగంగా బిజెపి నాయకులు వెనపల్లి శ్రీనివాసరావు అంబాల రమేష్ జింకల లింగస్వామి మామిడి కమలాకర్ లను అరెస్టు చేశారు.



# చండూరు బిజెపి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం





**చండూరు సెప్టెంబర్ 1 (న్యూస్ వార్)**

కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నల్లగొండ జిల్లా బిజెపి కార్యాలయంపై జరిపిన దాడికి అలాగే నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడి చేసి తల్లి పైన వారి బంధువుల పైన భౌతిక దాడులకు దిగడమే కాక ఆస్తులు ధ్వంసం చేసినందుకు వ్యతిరేకంగా భాజపా కార్యకర్తలు ఈ విధ్వంసానికి జిల్లా కాంగ్రెస్ నాయకుడు మంత్రి అయినటువంటి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బాధ్యుడు అని ఆరోపిస్తూ ఆయన దిష్టిబొమ్మ దగ్ధం చేయడంతో పాటు నిరసన కార్యక్రమం నిర్వహించారు . పోలీసులు పాలకపక్షం వహించి ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయాలనే ఉద్దేశంతో ముఖ్య నాయకులను ముందస్తు అరెస్టు చేసినప్పటికిని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు వ్యూహాత్మకంగా వ్యవహరించి అనుకున్న విధంగా జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడంతో పాటు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారని. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులైన అన్నేపర్తి యాదగిరి, పట్టణ పార్టీ అధ్యక్షులు భూతల శ్రీహరి, దర్శన్ రెడ్డి, ముదిగొండ ఆంజనేయులు తెలియజేశారు.

# కాంగ్రెస్ అరాచక పాలనపై భగ్గుమన్న సంస్థాన్ బీజేపీ శ్రేణులు

## బీజేపీ రాష్ట్ర,జిల్లా కార్యాలయాలపై దాడులను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన

**ఎస్ నారాయణపురం సెప్టెంబర్ 1 (న్యూస్ వార్)**

హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడికి అలాగే నల్లగొండ జిల్లా బీజేపీ కార్యాలయంపై దాడికి పాల్పడటమే కాకుండా, వ్యక్తిగత రాజకీయ కక్షలతో బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడి చేసి, ఆయన మాతృమూర్తిని గాయపరచడం, ఆస్తులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ గాంధీయ



సిద్ధాంతాలకు ప్రతీక అని చెప్పుకుంటూ, మరోవైపు వీధి రౌడీల మాదిరిగా బీజేపీ నాయకులు, కార్యకర్తల ఇళ్లపై దాడులకు పాల్పడటం తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులను రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప దాడులు, దౌర్జన్యాలకు పాల్పడటం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు ఇకపై పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ శ్రేణులు ప్రజాస్వామ్య, చట్టబద్ధ మార్గాల్లో మరింత ఉధృతంగా పోరాటం చేస్తారని హెచ్చరించారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని వారు సూచించారు. ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. “మీకు చేతనైతే అభివృద్ధిపై దృష్టి సారించండి. కాంగ్రెస్ పార్టీకి చెందిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలతో రౌడీయిజం చేయించడం, రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయించడం మానుకోవాలి. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన సమాధానం చెబుతారు” అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర నరసింహ గౌడ్, వంగరి రఘు జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు వెంకటేశం, జిల్లా నాయకులు భూసా శీను, గడ్డం స్వామి,ఆత్కూరి రాములు మండల ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్,కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్,మండల కార్యదర్శిలు జక్కర్తి నర్సింహా,నర్రి నరసింహ,కోడూరు బీరయ్య, నాయకులు నెల్లికంటి శ్రీశైలం యాదవ్, కట్కూరి శ్రీకాంత్ గౌడ్,కోగురి శ్రవణ్, సుర్వి కుమార్ గౌడ్,అంతటి సురేష్ గౌడ్,మెరుగు స్వామి,సుర్వి సురేష్ గౌడ్,గూడెల్లి బాలరాజ్, గజం భద్రయ్య,శిరగోని వెంకటేశం, బుర్కల లింగస్వామి, సాయి కుమార్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# అంగడిపేటలో వర్షం కోసం కప్పల కళ్యాణం

**చండూర్ సెప్టెంబర్ 1(న్యూస్ వార్ )**



చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట కు చెందిన 4 వార్డ్ 5 వార్డ్ ప్రజలు, రైతులు ఎల్ నీనో ప్రభావం వల్ల వర్షాలకు దూరమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం ముగుస్తున్నప్పటికిని ఒక్క పెద్ద వర్షం లేక వేసిన పంటలు మాడిపోయే దశకు చేరుకుంటున్నాయి. భూగర్భ జల మట్టం తగ్గిపోయి. బోర్లలో సైతం సమృద్ధిగా నీరు లభించడం లేదని వాపోతున్నారు. వర్షం కోసం ఎదురుచూసి చూసి వరుణుడి కరుణ కోసం గ్రామీణ సంప్రదాయంలో చేసే వరద పాయసం, కప్పల పెళ్లి, శివఘటాభిషేకాలాంటి అనేక పద్ధతుల్లో ఒకటైన కప్పల పెళ్లి తంతు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు జానపద పల్లె పదాలను లయబద్ధంగా పాడుతూ, కోలాటాలతో వరుణ దేవుడిని కరుణించి వర్షించమని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండ్రెడ్డి మధు, ఇరిగి రామన్న జెల్ల శ్రీనివాస్, ఇడికూడ శేఖర్, చిలువేరు బిక్షపతి, రైతులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో సెప్టెంబర్ 30 వరకు పోలీస్ యాక్ట్ 1861 అమలు

**కామారెడ్డి సెప్టెంబర్ 1 (న్యూస్ వార్)**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని, 2026 సెప్టెంబర్ 1నుండి 2026 సెప్టెంబర్ 30 వరకు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలియజేశారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీస్ వారికి సహకరించాలని, ఎవరైనా అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



# సీఈఐఆర్ సహకారంతో 28.66 కోట్ల విలువైన ఫోన్లు బాధితులకు అప్పగించిన కామారెడ్డి పోలీస్ శాఖ

**కామారెడ్డి సెప్టెంబర్ 1 (న్యూస్ వార్)**

మొబైల్ ఫోన్ పోయిందని లేదా చోరీకి గురైందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జజు×= పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర మొబైల్ బాధితులకుభరోసా ఇచ్చారు. ప్రస్తుత డిజిటల్ కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు, కీలకమైన డేటాను కలిగి ఉండే అత్యంత ముఖ్యమైన పరికరమని ఆయన పేర్కొన్నారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు, గోప్యతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీసు యంత్రాంగం మొబైల్ ఫోన్ల రికవరీపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వివరించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలనే లక్ష్యంతో ఇన్స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో, ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి నెల సగటున 150 కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందని కొనియాడారు. జిల్లాలో రికవరీల గణాంకాలను వెల్లడిస్తూ.. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్లో భాగంగా గత 20 రోజుల్లోనే ?23 లక్షల విలువైన 139 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని, అలాగే ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు ?1.81 కోట్ల విలువైన 1133 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గత ఏడాది కూడా సుమారు ?3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని గుర్తుచేశారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,